ఎమ్మెల్యే పల్లా కోలుకోవాలని పూజలు

యాదాద్రిలక్ష్మీనర్సింహస్వామి, కొండగట్టు ఆలయాల వద్ద పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, జూన్ 18 : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ మండలంలోని బీఆర్ఎస్ కమలాయపల్లి గ్రామశాఖ ఆధ్వర్యంలో బుధవారం యాదాద్రి లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో నాయకులు పూజలు చేశారు.ఈ సందర్భంగా గ్రామశాఖ ఆధ్యక్షుడు పేర్ని రాజు, మాజీ సర్పంచ్ వి.అంజయ్య మాట్లాడుతూ నిత్యం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేసే ఎమ్మెల్యే పల్లా త్వరగా కోలుకుని నియోజక వర్గంలో పర్యటించాలని యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. నాయకులు జి.జనార్దన్, కె.శంకరయ్య, బి.నర్సయ్య, కె.యాదయ్య, ఎస్. ఎల్లం, కె.పరశురాములు,మణెమ్మ, సూర్య, శ్రీకాంత్, ఎస్.బుచ్చయ్య పాల్గొన్నారు.

కొండగట్టులో పూజలు

మద్దూరు(ధూళిమిట్ట), జూన్18: జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో మద్దూరు మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు గూడ రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పోతుగంటి రవీందర్‌గౌడ్, సోషల్ మీడియా అధ్యక్షుడు మాచర్ల రఘు, రేబర్తి మాజీ సర్పంచ్ అందె భూపతి, మాజీ ఉపసర్పంచ్ గవ్వల గణేశ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నలుసాని లింగారెడ్డి, పవన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లాను పరామర్శించిన మంత్రి శ్రీధర్‌బాబు

ఎమ్మెల్యే రిపోర్టును మంత్రి శ్రీధర్‌బాబుకు చూపిస్తున్న పల్లా సతీమణి నీలిమా

చేర్యాల, జూన్ 18 : ఇటీవల ప్రమాదానికి గురై హైదరాబాద్ సోమాజిగూడ యశోద దవాఖానలో చికిత్సపొందుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బుధవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖల మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకోవడంతో పాటు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

చెత్త విభజనపై మున్సిపల్ సిబ్బందికి పోటీలు

చెత్తవిభజనపై పోటీలో పాల్గొన్న సిబ్బంది

హుస్నాబాద్‌టౌన్, జూన్ 18: చెత్తవిభజన ఎలా చేయాలనే దానిపై హుస్నాబాద్ మున్సిపల్ సిబ్బందికి కార్యాలయంలో బుధవారం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తడి, పొడి, హానికరమైన చెత్తడబ్బాలకు కలర్ కోడ్‌లు ఏర్పాటుచేసి పోటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిబ్బందికి పలు రకాల చెత్తను అందించి వాటిని ఏర్పాటు చేసిన చెత్తడబ్బాలో వేయాల్సిందిగా సూచించారు. ఈ పోటీలో 30మంది మున్సిపల్ సిబ్బంది పాల్గొనగా వార్డు అధికారులు సాంబరాజు, మమత, పద్మ విజేతలుగా నిలిచారు. వీరికి మున్సిపల్ నుంచి టిఫిన్‌బాక్స్‌లను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి డి. రవికుమార్, వార్డు అధికారులు ఎల్లయ్య, సువార్త, జలంధర్, కల్యాణి, శారద, వంశీ, జయశ్రీ, శారద, జయశ్రీ, భవాని, శ్రీధర్, శ్రావణి, బేసిల్ ఫౌండేషన్‌కు చెందిన నవీన్ పాల్గొన్నారు.

వరి సాగులో విత్తన ఎంపిక కీలకం

ఎన్నాన్‌పల్లిలో నారుమడిని పరిశీలిస్తున్న ఏవో శ్రీనాథ్

సిద్దిపేట అర్బన్, జూన్ 18: వరి సాగులో విత్తన ఎంపిక కీలకమని మండల వ్యవసాయాధికారి శ్రీనాథ్ అన్నారు. బుధవారం మండలంలోని ఎన్నాన్‌పల్లి గ్రామంలోని నారుమడులను ఆయన పరిశీలించారు. ఈ మేరకు రైతులకు ఆయన పలు సూచనలు చేశారు. నేల స్వభావాన్ని బట్టి విత్తనాల రకాలు ఎంపిక చేసుకోవాలని, మన ప్రాంతాలకు అనుకూలమైన సాగు చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. వానకాలంలో నారుమడి తయారు చేసుకోవడం, విత్తనశుద్ధి, తెగులు నివారణ వంటి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఈవో వినీలా పాల్గొన్నారు.

ఆదర్శ ఉపాధ్యాయుడికి సన్మానం

కాసులాబాద్‌లో టీచర్ కృష్ణమూర్తిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ఎంఈవో

హుస్నాబాద్‌లో ఏసీపీని సన్మానిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు

మిరుదొడ్డి, జూన్ 18 : ఉపాధ్యాయులు తమ విధులను అంకిత భావంతో నిర్వర్తించి చిన్నారుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని ఎంఈవో ప్రవీన్ బాబు, మాజీ వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, మాజీ సర్పంచ్ తుమ్మల బాల్‌రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యనారాయణ కోరారు. కాసులాబాద్ ప్రాథమిక పాఠశాలలో మూడేండ్లుగా ఒక్క సెలవు తీసుకోకుండా విధులు నిర్వహిస్తూ పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుడు కృష్ణమూర్తికి బుధవారం శాలువా కప్పి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా చిన్నారులకు విద్యా బోధన అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అక్బర్‌పేట-భూంపల్లి మండల ఎంఈవో అంజాగౌడ్, ఏఎంసీ మాజీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ ఏసీపీకి సన్మానం

హుస్నాబాద్‌టౌన్, జూన్ 18: నూతనంగా బాధ్యతలు చేపట్టిన హుస్నాబాద్ ఏసీపీ సదానందాన్ని బుధవారం హుస్నాబాద్ మండల వ్యాయామ ఉపాధ్యాయులు సన్మానించారు. ఈనెల 21న నిర్వహించే యోగా దినోత్సవానికి హాజరుకావాలని ఏసీపీని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి జంగపల్లి వెంకటనర్సయ్య, జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాల హెచ్ఎం కె. వాసుదేవరెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఆర్. శ్రీనివాస్‌రెడ్డి, పీడీలు కె. సత్యనారాయణరెడ్డి, రాజిరెడ్డి, సంపత్ శ్రీనివాస్, భాగ్యశీల, కళావతి, శ్రీలత, ఫర్జాన ,సంపత్, మహేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేసిన నాయకులు

గజ్వేల్, జూన్ 18: గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్సీ.రాజమౌళి పుట్టినరోజు సందర్భంగా మండలంలోని అహ్మదీపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్సిళ్లు, పెన్నులు, వాటర్ బాటిళ్లు, డ్రాయింగ్ మెటీరియల్, పరీక్ష ప్యాడ్స్ బుధవారం పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం సుధాకర్, ఉపాధ్యాయుడు భిక్షపతి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్సీ. సంతోష్, ఎఫ్ఎఫ్‌యూ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, ఆరీఫ్, రమేశ్‌గౌడ్, నేతి శ్రీనివాస్, ప్రవీణ్, అత్తెల్లి వెంకటేశ్, బాలేష్ పాల్గొన్నారు. అంతకు ముందు ప్రభుత్వ దవాఖానలో అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్‌కట్ చేశారు.

మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు

లక్ష్మారెడ్డి, కోఆర్డినేటర్లు మేకల వీరన్న యాదవ్, డ్యాగల సారయ్య, చెప్యాల ప్రకాశ్, ఏపీఎం భిక్షపతి, సీసీలు రవీందర్, అశోక్, జేఏసీ మహిళా నాయకురాలు కోదూరి శ్రీదేవి, మాజీ కౌన్సిలర్ దండి లక్ష్మి, పెట్టెం కుమారస్వామి, తాళ్లపల్లి ప్రభాకర్, జగన్, మార్క అనిల్‌గౌడ్, మహిళలు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్, జూన్ 18: మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దని హుస్నాబాద్ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్నయాదవ్ సూచించారు. జేఏసీ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర బుధవారం మండలంలోని బంజేరుపల్లి, పందిల్ల, కూచనపల్లి, పొట్లపల్లి, మడద, రాములపల్లి గ్రామాల్లో జరిగింది. అనంతరం డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని మహిళలచే ప్రతిజ్ఞ చేయించారు. జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ కవ్వ

ప్రతి దరఖాస్తు పరిష్కరించాలి

తడ్కపల్లిలో రెవెన్యూ సదస్సును సందర్శించిన కలెక్టర్ హైమావతి

మర్కూక్: రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్

కలెక్టర్ హైమావతి

సిద్దిపేట అర్బన్, జూన్ 18 : సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని కలెక్టర్ హైమావతి అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని తడకపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న నూతన ఆర్‌వోఆర్ చట్టం-భూభారతి రెవెన్యూ సదస్సును ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసి పరిష్కరించాలన్నారు. వచ్చిన దరఖాస్తుల్లో విచారణ పూర్తయిన వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. రెవెన్యూ గ్రామంలో రైతులు, వ్యవసాయ భూమి, ప్రభుత్వ భూమి తదితర పూర్తి వివరాలతో విలేజ్ ప్రొఫైల్ తయారు చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరికిరణ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

జగదేవపూర్ జూన్18: భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందని అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. బుధవారం జగదేవపూర్‌లో నిర్వహించిన రెవెన్యూ సదస్సును ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3న ప్రారంభమైన సదస్సులు ఈనెల 20వతేదీ వరకు జరుగతాయన్నారు. గ్రామాల్లో భూ సమస్యలు ఉన్న రైతులు ముందుకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 30,630 దరఖాస్తులు వచ్చాయన్నారు. పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, తహసీల్దార్ నిర్మల, ఆర్ఐ ఫహీద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పాతూర్‌లో

మర్కూక్, జూన్18: మండలంలోని పాతూర్‌లో బుధవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుదారుల నుంచి వచ్చే సమస్యలను సాధ్యమైనంత వరకు వెంటనే పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ప్రవీణ్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం రైతుల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరుణానర్సింహులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలి

ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్: విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేస్తున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, జూన్ 18: ప్రతి విద్యార్థి మంచిగా ఎదగాలని, అందుకు పాఠశాల దశలోనే చదువుపై ఆసక్తిని పెంచుకోవాలని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని బూరుగుపల్లికి చెందిన ఉడేం వెంకటమ్మ మూడో వర్ధంతి సందర్భంగా ఆమె కుమారులు ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, వేమారెడ్డి వంటేరు ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు బోధనలో మెళకువలు నేర్పించాలన్నారు. మారుతున్న కాలనుగుణంగా విద్యార్థుల్లో మార్పు తీసుకురావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులే నేడు ఉన్నతస్థానాల్లో ఉన్నారని, అలాంటి వారిని ప్రేరణగా తీసుకొని చదువాలన్నారు. కేసీఆర్ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చి విద్యకు పెద్దపీట వేశారని, ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు 'మన ఊరు-మన బడి' కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చారన్నారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు కేసీఆర్ అన్ని విధాలుగా అండగా నిలిచారన్నారు.కార్యక్రమంలో రాజిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి అండగా బీఆర్ఎస్

కొండపాక(కుకునూరుపల్లి), జూన్ 18 : బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. కుకునూరుపల్లి మండలంలోని లకుడారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చీరబోయిన ప్రదీప్ రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతిచెందాడు. బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రదీప్ మృతి పార్టీకి తీరని లోటని, బీఆర్ఎస్ ఒక యువ నాయకుడిని కోల్పోయిందని విచారణ వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మాజీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవీ రవీందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, నాయకులు అంబటి భానుగౌడ్, అహ్మద్, స్వామి, కనకరాజు, నరేశ్ పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక ప్రక్రియ ప్రారంభం

హుస్నాబాద్‌టౌన్, జూన్ 18: తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక మండల స్థాయి పోటీలు బుధవారం హుస్నాబాద్‌లో ప్రారంభమయ్యాయి. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్వహించిన ఈ పోటీలకు వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. ఎంఈవో బండారి మనీలా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు జిల్లా స్పోర్ట్స్ అధికారి జంగపల్లి వెంకటనర్సయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఎత్తుతోపాటు పలురకాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల హెచ్ఎం కె. వాసుదేవరెడ్డి, పీడీలు శ్రీనివాస్, కె. సత్యనారాయణరెడ్డి, భాగ్యశీల, కళావతి, రాజిరెడ్డి, శ్రీలత, సంపత్, ఫర్జనా, మహేశ్ పాల్గొన్నారు.

గజ్వేల్‌లో..

గజ్వేల్, జూన్ 18: క్రీడా పాఠశాలలో ప్రవేశాల కోసం ప్రజ్ఞాపూర్ జడ్పీ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి పోటీలు బుధవారం ముగిసినట్లు ఎంఈవో కృష్ణ తెలిపారు. ఇక్కడి పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశామన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 24న జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని, జిల్లా స్థాయిలో ఎంపికైన వారు రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్తారన్నారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఎస్‌జీఎఫ్ మండల సెక్రటరీ భవాని, విజయరేఖ, రవికుమార్, నగేశ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందజేత

విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), జూన్ 18 : విద్యార్థులు చిన్ననాటి నుంచి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థానంలో నిలువాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కోరారు. బుధవారం అక్బర్‌పేట-భూంపల్లి మండలం భూంపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లెలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో అంజాగౌడ్, ఉపాధ్యాయులు కిషన్, శ్రీనివాస్, బాలకృష్ణ, రాజేశ్వరి పాల్గొన్నారు.

ఆవిర్భావదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

హుస్నాబాద్‌టౌన్,జూన్ 18: వచ్చేనెల 7వతేదీన జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు, జిల్లా ఇన్‌చార్జి మందకుమార్ మాదిగ పిలుపునిచ్చారు. హుస్నాబాద్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాలు ఎగురవేయాలన్నారు. మాదిగల సమిష్టి పోరాటం ఫలితంగానే ఏబీసీడీ వర్గీకరణను సాధించుకున్నామని చెప్పారు. నూతనంగా ఎమ్మార్పీఎస్ అనుబంధ కమిటీలు వేయాలని ఆయన నాయకులకు సూచించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెరుక పరశురాములు, నాయకులు ఎనగందుల లక్ష్మీనారాయణ, బత్తుల చంద్రమౌళి, తొందూరి ఎల్లయ్య, రవీందర్, మాట్ల వెంకటస్వామి, జేపీ లత, బోనగిరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో అక్షరాభ్యాసం

పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎంపీడీవో రామ్మోహన్

మద్దూరు(ధూళిమిట్ట), జూన్18: మద్దూరు మండలంలోని రేబర్తి అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం మద్దూరు ఎంపీడీవో సోమిశెట్టి రామ్మోహన్ పిల్లలచే అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. అంతకుముందు అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందుతున్న వివిధ సేవలపై అధికారులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవ్‌జాదవ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పలత, సీఆర్పీ భార్గవి, అంగన్‌వాడీ టీచర్లు అనురాధ, నిర్మల పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి : అదనపు కలెక్టర్



హుస్నాబాద్‌టౌన్: ఎల్లమ్మచెరువు సుందరీకరణ మ్యాపును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్

అక్కన్నపేట, జూన్ 18: కేంద్రం ప్రవేశపెట్టిన ధర్తీఅబాజన బగీదారి అభియాన్ ద్వారా తండాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషిచేయనున్నట్లు అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ తెలిపారు. బుధవారం మండలంలోని కపూర్‌నాయక్‌తండాలో ధర్తీఅబాజన బగీదారి అభియాన్ పై గిరిజనులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీటీడీవో అఖిలేష్‌రెడ్డి, డీపీవో దేవకీదేవి, డీఎంహెచ్‌వో, ఎంపీడీవో జయరామ్ పాల్గొన్నారు.

సుందరీకరణ పనుల పరిశీలన

హుస్నాబాద్‌టౌన్, జూన్ 18: హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులను అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ స్వయంగా పరిశీలించారు. చెరువు సుందరీకరణ పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. పనులకు సంబంధించిన మ్యాపును పరిశీలించడంతోపాటు బతుకమ్మ పండుగను జరుపుకునే ప్రాంతంతో పాటు పనుల నిర్వహణలో నిర్లక్ష్యం ఉండవద్దని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తాటిమల్లికార్జున్‌గౌడ్, మున్సిపల్ డీఈ మహేశ్, ఏఈ పృథ్వీరాజు పాల్గొన్నారు.

చిన్నారి దత్తత

సిద్దిపేట,జూన్18: పిల్లలు లేని దంపతులు దత్తత తీసుకోవాలనుకుంటే సిద్దిపేటలోని శిశు గృహ, బాలల పరిరక్షణ విభాగం ద్వారా అధికారికంగా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ కోరారు. బుధవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిశుగృహంలోని చిన్నారిని తమిళనాడుకు చెందిన దంపతులకు ఆమె అధికారికంగా దత్తత ఇచ్చారు. జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి, బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ మమత ,జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాము, బాలల పరిరక్షణ అధికారి రాజు, రమేశ్, శిశుగృహం సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ఏసీపీ సుమన్‌కుమార్

సిద్దిపేట టౌన్, జూన్ 18 : చైతన్య పాఠశాల విద్యార్థులకు రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు, వినియోగిస్తున్న టెక్నాలజీ పై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ సుమన్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే విద్యార్థులు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ విధిగా ధరించాలన్నారు.కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలి

చేర్యాల, జూన్ 18 : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేందుకు గ్రామాల్లో అన్నివర్గాల ప్రజలు పోలీసులు, అధికారులకు సహకరించాలని ఎస్ఐ నీరేశ్ కోరారు.మండలంలోని దొమ్మాట గ్రామాన్ని బుధవారం ఆయన సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు.ఎన్నికలు రాగానే వాటిని సాకుగా చేసుకుని కొందరు గొడవలకు దిగుతారని, అలాంటి ఘటనలకు దిగవద్దన్నారు.సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల అన్నివర్గాలకు ప్రయోజనం కలుగుతుందని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, సమస్యలుంటే పోలీసులను సంప్రదించాలన్నారు.

శాంతియుతంగా నిర్వహించుకోవాలి

హుస్నాబాద్‌రూరల్/ అక్కన్నపేట, జూన్ 18: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని హుస్నాబాద్ ఏసీపీ సదానందం సూచించారు. అక్కన్నపేట మండల కేంద్రాన్ని ఆయన సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. హుస్నాబాద్ మండలం రాములపల్లిలో ఎస్సై మహేశ్ గ్రామస్తులతో సమావేశమయ్యారు. హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, అక్కన్నపేట ఎస్సై విజయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

పీఎస్‌లో నిర్వహించే విధులు, రికార్డ్ స్లై అవగాహన

కొమురవెల్లి, జూన్ 18 : మండల కేంద్రంలోని పీఎస్‌లో బుధవారం కొమురవెల్లి, గౌరాయపల్లి యువతకు పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించే విధులు, రికార్డులపై కొమురవెల్లి ఎస్సై రాజు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫిర్యాదు ఎలా స్వీకరిస్తారు, ఎఫ్ఐఆర్ కేసు నమోదు, ఒక వ్యక్తిపై కేసు నమోదైతే ఎన్ని రికార్డుల్లో అతడి పేరు ఉంటుందో క్షుణ్ణంగా వివరించారు. పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, పోలీసులు నిర్వహించే విధులు, పెట్రోల్ కార్, బ్లూ కోల్ట్స్, రైటర్, సెక్షన్ ఇన్‌చార్జి విధులతో పాటు డయల్ 100కు కాల్ చేస్తే పోలీసులు ఘటనా స్థలానికి ఎలా చేరుకుంటారో వివరించారు. ప్రజల రక్షణ, పోలీసులు తీసుకుంటున్న చర్యలు గురించి అవగాహన కల్పించారు. విద్యార్థి దశలో ఏదైనా కేసు నమోదైతే ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగం వచ్చే అవకాశం ఉండదని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కొమురవెల్లి, గౌరాయపల్లి గ్రామ యువకులు, నాయకులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

జగదేవపూర్ మదనదుర్గమ్మ ఆలయం వద్ద మొక్క నాటుతున్న అనిల్

జగదేవపూర్, జూన్18 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని హరితసేన గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి అనిల్ మొగిలి అన్నారు. బుధవారం మొగిలిలలితాన ర్సింహారెడ్డి పెండ్లి రోజును పురస్కరించుకొని గ్రీన్ ఇండియా చాలెంజ్ ఎంపీ జోగినిపల